# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం । 15 । సెప్టెంబర్ । 2023 । పేజీలు : 8


## పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి



**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 14 మనం న్యూస్:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ అన్నారు. గురువారం హరితహారంలో భాగంగా 45వ వార్డులో ప్రతి ఇంటికి ఆరు మొక్కలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ప్రభుత్వం ఇస్తున్న ఆరు మొక్కలను ప్రతి ఒక్కరు తమ ఇండ్ల వద్ద నాటుకుని రక్షించుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట అభివృద్ధి కొనసాగాలంటే రాబోయే ఎన్నికల్లో మరోసారి శాసన సభ్యులుగా మంత్రి జగదీష్‌రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. రాష్ట్రంలో కూడా ఈ పురోగతి సాగాలంటే బిఆర్ఎస్‌ను గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ సలీం, వెంపటి రాములు, సత్యనారాయణ, సతీష్, చంద్రశేఖర్, సాలయ్య, బిక్షం, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇంటలీజెన్సీ అప్రమత్తంగా వ్యవహరించాలి: కలెక్టర్



**సూర్యాపేట సెప్టెంబర్ 14 మనం ప్రతినిధి:** త్వరలో జరుగబోయే సార్వత్రిక ఎన్నికల్లో జిల్లా ఇంటలీజేన్సీ కమిటీ జవాబుదారీతనంగా పని చేయాలని ఎన్నికల కమిటీ జిల్లా అధికారి కలెక్టర్ వెంకట్రావ్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో విడియో కన్ఫరేన్స్ హాలులో జరిగిన నిఘా విభాగం కమిటీ సమావేశంలో ఎస్పీ రాజేంద్ర ప్రసాద్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... ఎన్నికల్లో మద్యం, మందు, నగదు విలువైన వస్తువుల పంపిణిని అడ్డుకుని నిరోధించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ప్రలోభాలకు గురికాకుండా నగదు లావాదేవిలపై ప్రత్యేక నిఘా పెట్టాలని అధికారులను ఆదేశించారు. అసాధారణ లావాదేవిలపై నిఘా పెట్టాలని, బ్యాంక్‌ల్లో రూ. 10 లక్షలకు పైగా జరిగే లావాదేవిలను ఐటి శాఖకు ప్రతిరోజు అందజేయాలని, ఒక ఖాతనుండి ఎక్కువ మొత్తంలో లావాదేవిలు జరిగితే ఐడిఎం బాపూజీని ఆదేశిస్తు వివరాలను అందించాలని తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న తరలిస్తున్న నగదును పసిగట్టేందుకు అన్ని చెక్ పోస్టుల్లో నిఘా ఉంచాలని, బస్టాండ్, ఇతర ప్రాంతాలలో తనిఖీలు చేపట్టాలని, గత సంవత్సరం మద్యం విక్రయాల సేకరణను చేపట్టి నివేదికను అందించాలని పేర్కొన్నారు. జిల్లాలోని వ్యాపారుస్తులు నిలువ చేసుకునే గృహోపరికరాల గోదాంలపై నిఘాను పెంచి స్టాక్ అందించాలని ఆధాయ పన్ను శాఖ అధికారులను ఆదేశించారు. ఎన్నికల సమయంలో జీఎస్టీ బృంధాలు విస్తృతంగా తనిఖీ చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ దీనేష్‌కూమార్, ఎఎస్పీ నాగేశ్వ్రరావు, డీఎస్పీలు నాగభూషణం, రవి, ప్రకాశ్, ఐటి అధికారి ప్రకాశ్ శర్మ, ఎల్‌డిఎం బాపూజీ, సీటిఓ యాదగిరి, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం: మంత్రి



**సూర్యాపేట సెప్టెంబర్ 14 మనం ప్రతినిధి:** రాబోయే వినాయక చవితి వేడుకలలో మట్టి గణపతులను పూజించాలని, తద్వారా పర్యారణాన్ని పరిరక్షించాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సూచించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో మట్టి విగ్రహాల కలిగే ప్రయోజనాల అవగాహన కల్పించేందుకు కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.......ప్రకృతి హితమే పండగల పరమార్థం అన్నారు. భారతీయ సంస్కృతిలో ప్రకృతి ఆరాధనకేఅధిక ప్రాధాన్యత ఉందన్నారు. ప్రతి పండుగ వెనుక ఓ మహోన్నత లక్ష్యం దాగి ఉందన్నారు. నేల నీరు చెట్టు పుట్ట తదితర ప్రకృతి శక్తులన్నింటినీ ఆరాధించడం మన సంస్కృతిలో భాగంగా కొనసాగుతోందని, ఈ సంస్కృతిలో భాగంగానే మట్టి విగ్రహాలను పూజించాలని, పర్యావరణహిత గణపతులకు ప్రాధాన్యత ఇవ్వాలని, వివిధ రకాల రసాయనాలు, ప్లాస్టర్‌ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాల వల్ల ఏర్పడిన కాలుష్యంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని, మన భక్తి మరోకరికి ఇబ్బంది కాకుడదని హితవు పలికారు. యువత ఈ చిన్న విషయాన్ని అర్థం చేసుకుని ఇబ్బందికలుగించని మట్టి విగ్రహాలను పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, ఎస్పీ రాజేంద్ర ప్రసాద్, అధనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, అధనపు ఎస్పీ నాగేశ్వ్రరావు, డీఎస్పీ నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం దోచుకుంటుంది



**తిరుమలగిరి, సెప్టెంబర్14(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుంటుందని బీజేపీ జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్ అన్నారు. గురువారం తిరుమలగిరి మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గం బూత్ స్థాయి కార్యకర్తల సమ్మేళనం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేసీఆర్ అంటేనే ముక్క సుక్క రుక్క పాలసీ అని విమర్శించారు. కేసీఆర్ పాలనను పారదోలడానికి బూత్‌లెవల్ ప్రతి కార్యకర్త బార్డర్‌లో ఉన్న సైనికులు లాగా పని చేయాలని చెప్పారు. అప్పుడే రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఎన్నికల ఛైర్మన్ ఈటల రాజేందర్ నేతృత్వంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని దీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాల గురించి గ్రామాల్లో ప్రతి ఇంటి ఇంటికి తెలియజేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వానికి అవినీతికి గోల్డ్ మెడల్ ఇవ్వవచ్చని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలలో ఎటు జెడ్ వరకు అన్ని స్కాం లేనని చెప్పారు. కేసీఆర్ కాంగ్రెస్..

2లో...

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత..

**– మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం – జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి**



**భువనగిరి, సెప్టెంబర్ 14 (మనం న్యూస్):** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుదామని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం నాడు ఆయన తన ఛాంబర్ లో పర్యావరణ పరిరక్షణపై ప్రజలను అవగాహనపరిచే విధంగా రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాల వినియోగం వలన జల వనరులు కాలుష్యానికి గురవుతున్నాయని, అందుకే కృత్రిమ రంగులు రసాయనాలతో చేసిన విగ్రహాలను వాడకుండా మట్టితో చేసిన విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని, వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి గణపతులను పూజించి పర్యావరణ పరిరక్షణలో తోడ్పడాలన్నారు. ఈ నెల 16వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 2 వేల మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వినాయక చవితి సందర్భంగా ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం తెలంగాణ రాష్ట్ర కాలుష్యం నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఎకో ఫ్రెండ్లీ క్విజ్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాంపిటీషన్ లో పాల్గొనేందుకు సెప్టెంబర్ 30వ తేదీ వరకు వెబ్సైట్లో నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు, ఉమ్మడి నల్గొండ జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏ.ఈ. సాజీనా, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, కలెక్టరేట్ సూపరింటెంట్ నాగేశ్వర చారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్, తదితరులు పాల్గొన్నారు.

# కనులపండువగా కనకదుర్గమ్మ జాతర

– ముగిసిన ముత్యాలమ్మ జాతర ఉత్సవాలు

**హుజూర్‌నగర్,సెప్టెంబర్14,మనంన్యూస్ః** పట్టణంలో ప్రతి శావణమాసంలో నిర్వహించే అతిపెద్ద ముత్యాలమ్మ జాతర పండుగ ఉత్సవాలు గురువారంతో ముగిసాయి. పట్టణంలోని 10వ వార్డులో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ దేవాలయంలో అమ్మవారిని పట్టువస్త్రాలతో, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు,పూజలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని భక్తులు తెలవారు జామునుంచే పెద్ద ఎత్తున హజరై అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఆలయ ప్రాంగణంలో దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యలు కలగకుండా ఆలయ అభివృద్ధి కమిటీ, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేశారు. సాయంత్రం భక్తులు ప్రభబండ్లు కట్టి అమ్మవారి దేవాలయం చుట్టు ప్రదర్శనలు చేశారు. దీనితో మూడురోజుల పాటు నిర్వహించిన ముత్యాలమ్మ జాతర ప్రశాంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, కౌన్సిలర్స్ గుండా ఫణికుమారి, చిలకబత్తిని సౌజన్య, వేముల వరలక్ష్మి, బొల్లెద్దు ధనమ్మ, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కెవివి ప్రసాద్, బాచిమంచి కొండయ్య, గిరిబాబు, ఉత్సవ కమిటీ సభ్యులు, అర్చకులు నరగిరినాధుని రంగాచార్యులు, నర్సింహచార్యులు, భక్తులు పాల్గొన్నారు.



# మాదిగ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలి

– ఎమార్పీఎస్ నియోజకవర్గ ఇంఛార్జ్ ఆంజనేయులు

**హుజూర్‌నగర్,సెప్టెంబర్14,మనంన్యూస్ః** ఈనెల 18–22వరకు జరగనున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలలో మాదిగ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని ఎంఆర్‌పీఎస్ నియోజకవర్గ ఇంఛార్జ్ కొండపల్లి ఆంజనేయులు మాదిగ అన్నారు. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలలో గురువారం ఆయన పాల్గొని మాట్లాడుతూ.... బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100రోజులలోనే మాదిగ రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ పెట్టి ఆమోదిస్తామని అధికారంలోకి వచ్చి 9సంవత్సరాలు దాటిన నేటికి అమలు చేయలేదన్నారు. ఇప్పటికైన 18న జరగనున్న సమావేశాలలో మాదిగ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని కాంగ్రెస్, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఆమోదం తెలుపుతూ తీర్మాణం కాపీను పార్లమెంట్‌కు అందజేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు మాదాసు గోపి, అమరవరపు సంజయ్, రాకేష్, అన్వేష్, సాయిచరణ్, వంశీ, అరుణ్, సతీష్, అశోక్, నవీన్, ఆకాష్, రాజేష్‌లు పాల్గొన్నారు.



# కిషన్‌రెడ్డి దిక్ష భగ్నంకు బిజేపి నాయకుల నిరసన




**సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 14, మనం న్యూస్ :** కేంద్ర మంత్రి, బిజేపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్‌రెడ్డి దిక్ష భగ్నం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి నిరసన తెలుపుతు గురువారం మండల కేంద్రంలోని చౌరస్తాలో బిజేపి నాయకులు రస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బిజేపి జిల్లా కార్యదర్శి సూరపల్లి శివాజీ మాట్లాడుతూ రాష్ట్రాంలో నిజాం ప్రభుత్వంలా వ్యవహరిస్తున్నట్లు వుందని అన్నారు. దేశంలో ప్రజా స్వామ్యంలో రస్తారోకొలు, ధర్నాలు, దిక్షలు చేసుకునే హక్కు భారత రాజ్యాంగం ఇచ్చిందన్నారు. అలాంటి రాజ్యాంగానికి బిఆర్ఎస్ ప్రభుత్వం వల్ల మచ్చ వచ్చే విధంగా వుందన్నారు.ఈ కార్యక్రమంలో బిజేపి పార్టీ జనరల్ సెక్రెటరి ఆత్కూరి రాములు, సినియర్ నాయకులు వంగరి రఘు, దాసోజు వెంకటాచారి, సికిలమేట్ల వెంకటేశం, బండమీద కిరణ్, గుడూరి ఇంద్రసేనారెడ్డి, శ్రీను, వీరమల్ల జంగయ్య, బండమీద రాజు, కట్కూరి శ్రీకాంత్, మంజునాధరెడ్డి, కట్కూరి లక్ష్మణ్ గౌడ్, మాసాని సాయి, బొంగు మధు, బద్దం కిరణ్, దేప రవీందర్‌రెడ్డి, బొమ్మకంటి మహేష్, తదితరులు పాల్గోన్నారు.

# తొలి పోరాటం రైతాంగ సాయుధ పోరాటమే

– సీపీఐ రాష్ట్ర కౌన్సిల్‌సభ్యులు యల్లావుల రాములు



**హుజూర్‌నగర్,సెప్టెంబర్14 ,మనంన్యూస్ః** దేశంలో నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేఖంగా జరిగిన తొలి సాయుధ పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అన్నారు. గురువారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా పోరాట యోధులకు, అమరవీరుల స్తూపం పై పూలమాలలు వేసి నివాళుల్పించి కార్యాలయం ముందు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నైజాం, దొరల దురాగతాలను ఎదురొడ్డి పోరాడింది కమ్యూనిస్టులేనన్నారు. కమ్యూనిస్టులు అనాడే సమసమాజ స్థాపన కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భాగంగా స్వాధీనం చేసుకున్న భూములను పేదలకు పంపీణీ చేయడం, అన్యాయాలకు అక్రమాలకు గురవుతున్న గ్రామప్రజలను విముక్తుల్ని చేయడం జరిగిందన్నారు. దేశ చరిత్రలో స్ఫూర్తినింపిన రైతాంగ సాయుధ పోరాటం మన ప్రాంతంలో జరగడం ప్రజలు మద్దతు కమ్యూనిస్టులకు ఇవ్వడం గొప్ప విషయమన్నారు. అమరుల స్ఫూర్తితో దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్న నియంతృత్వ పాలనలకు వ్యతిరేఖిస్తూ ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుసంఘం అధ్యక్షులు కంబాల శ్రీనివాస్, సీపీఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్, నాయకులు కొప్పోజు సూర్యనారాయణ, యల్లావుల రమేష్, దొంతగాని సత్యనారాయణ, గుండా రమేష్, మామిడి వెంకయ్య, జడ వెంకన్న, సోమగాని కృష్ణ, పశ్య వెంకట్‌రెడ్డి, చెన్నగాని సైదులు, జక్కుల రమేష్, గుండెబోయిన వెంకన్న, మామిడి నర్సయ్య, చింతకుంట్ల విజయ, చైతన్య, మోహన్‌రావులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం దోచుకుంటుంది

(మొదటిపేజీ తరువాయి)

ఒక్కటేనని చెప్పారు. కేసీఆర్‌కు ఓవైసీకి రాష్ట్రంలో దోస్తికి ఉందన్నారు. బీజేపీ కేసీఆర్ కలిసే ప్రసక్తి లేదని తెలిపారు. దేశంలో జరిగిన జి 20సభలో మోడి పాలనలో భారతదేశాన్ని ప్రపంచ దేశాల స్థాయిలో నిలబెట్టడాని అన్ని దేశాల ప్రజలు మోడి .....మోడి అని పేరును ఉచ్చరించారని చెప్పారు.

**బీజేపీని గెలిపిస్తే అరాచకం అంతమవుతుంది............ఈటేల రాజేందర్**

రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే అరాచక పాలన అంతం అవుతుందని బీజేపీ ఎన్నికల ఛైర్మన్ ఈటెల రాజేందర్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి వాటిని మరిచారని చెప్పారు. మహిళా సంఘాలకు మూడు నెలలకు ఒకసారి చెల్లించే పావుల వడ్డి 4వేల కోట్ల రూపాయాలు నాలుగున్నర సంవత్సరాల నుండి ఇవ్వడం లేదని చెప్పారు. బీజేపీ అధికారంలోకి వస్తే పది లక్షల వరకు మహిళలకు వడ్డి లేని రుణం అందిస్తుందని చెప్పారు. అలాగే రెండు రకాల బీమా ప్రభుత్వ ఖర్చులతో మహిళలకు చెల్లిస్తుందని చెప్పారు. రైతులు పండించిన ప్రతి గింజను కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్సీ నియోజకవర్గం ఇంఛార్జి కపిల్‌వాయి దిలీప్‌కుమార్, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, సుష్మిత, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు, జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జి కడియం రామచంద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిబాబా, పేరాల పూలమ్మ, పాల్వాయి రజిని, వై. దీనదయాల్, ఎం. యాదగిరి, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల లోడు లారీ బోల్తా



**తిరుమలగిరి సెప్టెంబర్ 14 మనం న్యూస్ః** పట్టణంలోని జనగాం, సూర్యాపేట రహదారి సమీపంలో అంబేద్కర్ నగర్ కాలనీ వద్ద గురువారం ఉదయం వడ్ల లోడుతో వస్తున్న లారీ అధుపుతప్పి బోల్తా పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బచ్చన్న పేట నుండి నకిరేకల్‌కు వడ్లలోడుతో వెళుతున్న ఎపీ 27 టిఎక్స్ 4991 నెంబర్‌గల లారీ డ్రైవర్ ఎండి హుస్మానోద్దిన్ అతివేగంగా నడుపుతూ తిరుమలగిరి అంబేద్కర్‌నగర్ వద్దకు రాగానే అదుపు తప్పి డివైడర్‌ను డీ కొడ్డటంతో బోల్తాపడింది. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదని పేర్కోన్నారు. కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కట్ల నాగమ్మ మృతికి సంతాపం తెలిపిన మంత్రి జగదీష్‌రెడ్డి



**పెన్‌పహాడ్, సెప్టెంబర్14 (మనం న్యూస్)ః** మండల పరిధిలోని అనంతారం గ్రామ బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కట్ల నాగార్జున భార్య కట్ల నాగమణి ఆనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా గురువారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి మృతదేహానికి పూలవూలలు వేసి నివాళులర్పించి ప్రగాడ సానుభూతి తెలిపారు. నాగమణి కుటుంబానికి బీఆర్‌ఎస్ ఎల్లవేళలా ఉండగా ఉంటుందని తెలిపారు. ఆనంతరం ఆదే గ్రామానినికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు మామిడి గోపయ్య మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ నెమ్మది బిక్షం, జడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య, సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి యుగేందర్, ఎంపీటీసీ మామిడి రేవతిపరంధములు, సింగిల్ విండో ఛైర్మన్ నాతల జనకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు దంతాల వెంకన్న, పొదిల నాగర్జున, బిట్టు నాగేశ్వర్‌రావు, ధనియాకుల సత్యనారాయణ, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, నెమ్మది నగేష్, మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, షేక మస్తాన్, ప్రణయ్, నాగార్జున, నరేష్, జగన్, లింగయ్య, గోపి, వీరయ్య, నర్సయ్య, రాజు, అరవింద్, శ్రీను,సైదులు, రవియాదవ్ పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చేపట్టి చట్ట భద్రత కల్పించాలి





**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 14 మనం న్యూస్:** ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని 23వ వార్డు కౌన్సిలర్ సౌమ్య అన్నారు. గురువారం సూర్యాపేట మున్సిపల్ కార్యాలయం ముందు ఎమ్మార్పిఎస్ నాయకులు చింత వినయ్‌బాబు అధ్యక్షతన చేపట్టిన రిలే నిరాహర దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... వర్గీకరణ మాదిగల హక్కు అని అన్నారు. బిజెపి ఇచ్చిన హామిని ఇప్పటికైన నిలబెట్టుకోవాలని, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేపడతామని చెప్పి ఇప్పటికి చేయలేదని, దీంతో ప్రభుత్వ పథకాలలో మాదిగలకు తీవ్రంగా నష్టపోతున్నారని, పార్లమెంట్‌లో త్వరలో జరిగే సమావేశంలో ఎస్సీ ఉపకులాల్లోని అసమానతలను తొలగించేందుకు వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు పుట్టల మల్లేష్, దాసరి వెంకన్న, బొజ్జ వెంకన్న, నవీన్, అ ర్జున్, మహేష్, సాలమ్మ తదితరులు పాల్గోన్నారు.

పెన్‌పహాడ్ మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు జరుగబోయే పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ గురువారం ఎమ్మార్‌పిఎస్ నాయకులు నిరాహారదీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు పుట్టల మల్లేష్, బోడ శ్రీరాములు, నాగార్జున, కీరిటీ, వెంకన్న తదితరులు పాల్గోన్నారు.

# ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని మళ్ళీ భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

– పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి



**హుజూర్‌నగర్,సెప్టెంబర్14,మనంన్యూస్:** హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం పట్టణ బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అధికారం బీఆర్ఎస్ పార్టీదే నని ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని నాయకులు, కార్యకర్తలు సైనికులా పనిచేయాలని ప్రతికార్యకర్త 100ఓట్లను చాలెంజ్‌గా తీసుకుని ప్రతిఓటు బీఆర్ఎస్ కారు గుర్తుకు పడేలా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, సీనియర్ నాయకులు నర్సింగ్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు ఓరుగంటి నాగేశ్వర్‌రావు, యరగాని గుర్వయ్య, గుండా ఫణికుమారి, ముఖ్యనాయకులు సోమగాని ప్రదీప్, బెల్లంకొండ అమర్, పండ్ల హుస్సేన్, మహిళ అధ్యక్షురాలు దొంతిరెడ్డి పద్మరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికులను రెగ్యులర్ చేయాలి



**హుజూర్‌నగర్,సెప్టెంబర్14,మనంన్యూస్:** గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించలేని ప్రభుత్వాలు దిగిపోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను అన్నారు. గురువారం సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.... 34రోజులుగా జీపీ కార్మికులు సమ్మెలో భాగంగా గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమ్మె విరమించండి మీ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడంతో వారి మాట గౌరవించి సమ్మెను తాత్కాలికంగా సమ్మెను విరమింప జేయడం జరిగింది. 15రోజుల్లో మీ సమస్య చెప్పిన ప్రభుత్వం నేటికి నెల రోజులైనా వారి యొక్క న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించలేదని సమస్యలు పరిష్కారించపోవడంతో జీపీ కార్మికులు సమ్మెకు సిద్దంగా ఉన్నారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోషనబోయిన హుస్సేన్, జీపీ కార్మికుల సంఘం మండల అధ్యక్షులు షేక్. అస్సానిమా, వెంకట్‌రెడ్డి, రత్నం, చంటి, రామకృష్ణ, నాగరాజు, సురబి వెంకటేశ్వర్లు, ఎల్లమ్మ, సరిత, శ్రావణి, మరియమ్మ, సైదులు, పున్నయ్య, రంగారెడ్డి, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి ఆర్‌డీఆర్ జన్మదినవేడుకలు



**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 14 మనం న్యూస్:** మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యాకర్తలు, అభిమానుల ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి, బాణాసంచాను పేల్చి ఆర్డీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పెన్ పహాడ్ మండల పరిధిలో టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యాక్షుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి బాణసంచాలు పేల్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో ఆ పార్టీ నాయకులు శనగాని రాంబాబు గౌడ్, ఆర్తీ కేశవులు, శివనాయక్, శ్రీను, రవీందర్, రవి, నజీర్, కోటీయా, లక్ష్మణ్‌బాబు తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా ఆర్డీఆర్ జన్మదిన వేడుకలు



**పెన్‌పహాడ్, సెప్టెంబర్14(మనం న్యూస్):** టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలను పెన్‌పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం ఘనంగా భారీ కేక్ కట్ చేసి బాణసంచాలు కాల్చి శుభకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో శెనగాని రాంబాబుగౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్తి కేశవులు, భూక్య శివనాయక్, భూక్య శ్రీను, కత్తి రవీందర్, ఒగ్గు రవి, నజీర్, భూక్య కోటియా, కేషగాని లక్ష్మణ్‌బాబు, భూక్య రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి




**పెన్‌పహాడ్, సెప్టెంబర్14(మనం న్యూస్):** అంగన్‌వాడీల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారించాలని అంగన్‌వాడీల టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ బొల్లిశెట్టి బాస్కరమ్మ అన్నారు. గురువారం మండల కేంద్రంలో అంగన్‌వాడీ ఉద్యోగులు చేపట్టిన దీక్ష నాలుగో రోజు చేరుకోవడంతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తమకు ఉద్యోగ భద్రత కల్పించి నెలకు రూ. 26వేలు జీతం ఇచ్చి ఉద్యోగలని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు కనీస వేతనం ఇవ్వకుండా వెట్టి చాకిరి చేపిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో జయమ్మ, వసంత, మంజుల, నిర్మల, షేక్ జానీబేగం, లక్ష్మీ, సుజాత, విజయ, మంగమ్మ, లలిత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌డిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెల్పిన యోగానందచార్యులు

**జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్14(మనం న్యూస్):**

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి జన్మదిన సందర్భంగా హైదరాబాద్ లో డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానంద చార్యులు కలిసి పుష్పగుచ్ఛ అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వివిధ గ్రామాల్లో దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు.



# పేద వర్గాలకు యూత్ లీడర్ దినేష్ భరోసా..!

## - తండ్రి ప్రేరణ తో పొలిటికల్ ఎంట్రీ..! -ఎమ్మెల్యే స్ఫూర్తితో అవసరం...ఆపదలో బాధితులకు అండ..!

**మిర్యాలగూడ సెప్టెంబర్ 14 (మనం న్యూస్) :** సమయం...ఇది పేదలకు, మన అవసరం ఉన్న వారికి వెచ్చించడమనేది ప్రస్తుత రోజుల్లో డబ్బుతో సమానమైన విలువైనది. ఆ సమయంలో ఆ కాలంలో వచ్చే డబ్బులతో తనకు నచ్చినట్లుగా జీవించే వ్యక్తులకు భిన్నంగా ప్రజాక్షేత్రంలో సేవ చేసేందుకు యువత ముందడుగు వేయడం శుభ పరిణామమైనప్పటికీ కొనసాగడం సైతం ఓ సాహసమే. ఈ నేపథ్యంలో ఓ యువ లీడర్ 10 గంటల పాటు ప్రజల మధ్యనే ఉండటం విశేషం. తన వాళ్లకు ఆపద, అవసరం ఎదురైతే నేనున్న మీకు భరోసాగా సాయంగా అనే ధైర్యాన్నిస్తూ తన వాళ్ల పక్షాన పోరాడే లీడర్ గా అడుగులు వేస్తుండు. సీపీఎం లీడర్ గాయకుడు తండ్రి పాపయ్య నుంచి ప్రజల్లో చైతన్యాన్ని సేవ తత్వాన్ని అలవాటు చేసుకున్న ఆ యువకుడు కులం మతం ప్రాంతమనే బేధం లేకుండా పేద వర్గాలకు, తనను నమ్ముకున్న వాళ్ల కు సాయంగా నిలుస్తుండు మిర్యాలగూడ పట్టణం ముత్తిరెడ్డి కుంటకు చెందిన బీ ఆర్ ఎస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ యర్రమళ్ల దినేష్.



**తండ్రి స్ఫూర్తితో పొలిటికల్ ఎంట్రీ..!**

ఉమ్మడి నల్లగొండ జిల్లా నేరెడుచర్ల కు యర్రమాళ్ల పాపయ్య, పద్మ దంపతులకు దినేష్, రాకేష్, సాగరిక సంతానం. కాగా సివిల్ సప్లై శాఖలో చిరుద్యోగిగా చేస్తున్న తండ్రి అకాల మరణంతో అప్పటి జీవోల ప్రకారం జాబ్ రాకపోవడం పైగా, ఫ్యామిలీ రెస్పాన్స్ మీద పడిన వారి కుటుంబాన్ని ఓ స్థాయికి చేర్చిన దినేష్ తనతో పాటు నడిచే యువకులకు తనను ఆశ్రయించిన వారికి అన్ని వేళల అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తూ మాస్, మిడిల్ క్లాస్ లీడర్ గా ఇప్పటికే గుర్తింపు పొందిండు. తండ్రి స్ఫూర్తితో కాలేజీ వయసు నుంచే పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన దినేష్ గత ఎన్నికల్లో ఓ వార్డు నుంచి కౌన్సిలర్ గా బరిలో నిలబడేందుకు 1000 మందితో నామినేషన్ వేసిండు. ఓ ముఖ్య ప్రజా ప్రతినిధి మరొకరికి అవకాశం ఇయ్యాలని సూచించడంతో ఆ పోటీ నుంచి చివరి నిముషంలో తప్పుకున్నాడు. ప్రస్తుతం మిర్యాలగూడ బీ ఆర్ ఎస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ గా కొనసాగుతున్న దినేష్ తాను ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, ఎన్ బీ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ సంపూర్ణ సహకారంతో పేద వర్గాలకు తన వంతు సహకారం అందిస్తున్నట్లు చెప్పారు.

**బాధితులకు అండ..!**

దినసరి, గోడౌన్ కూలీలుగా, రైస్ మిల్లు డ్రైవర్లుగా, కరెంట్ హెల్పర్స్ గా పని చేస్తూ ఆఫీసర్ల, వ్యాపారుల నిర్లక్ష్యం అనుకోని ప్రమాదంలో గాయపడిన ప్రాణాలు కోల్పోయిన వేళ దినేష్ అన్ని తానై బాధితులకు పరిహారం ఇప్పిస్తూ బాసటగా నిలుస్తుండు. గడిచిన కొన్నేళు ్లగా అనారోగ్యంతో ఆస్పత్రుల్లో చేరిన సుమారు 40 మంది వరకు తన సాయం కోరగా ఫీజుల్లో రాయితీ, మెడిసిన్ అందించిండు. తనకు సొంత ఎజెండా ఏమి లేదని తనను నమ్ముకున్న వాళ్ల కోసమే పని చేస్తున్నట్లు చెప్పారు.



**యూత్ లో ఫాలోయింగ్..!**

**1000 నుంచి 2 వేల బైక్ ల ర్యాలీ..!**

18 ఏళ్ల నుంచి పాతికేళ్ల యువకుల నుంచి ఆ పైన ఏజ్ ఉన్న వాళ్లు సైతం బీ ఆర్ ఎస్ యువనేత దినేష్ ఫాలోవర్స్ గా ఉండటం గమనార్హం. పార్టీ పెద్దలు నిర్వహించే సభలు, ఇతర ప్రత్యేక సందర్భాల్లో 1000 నుంచి 2 వేల బైక్ లతో ర్యాలీలు చేస్తూ తన పని తీరును చాటుతున్నాడు. తన సుదీర్ఘ రాజకీయ అనుభవంతో తన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో మిర్యాలగూడ నియోజక వర్గంలో సుస్థిర స్థానం సంపాదించుకున్న ప్రజానేత ఎమ్మెల్యే గా భాస్కర్ రావు హ్యాట్రిక్ విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు యువతకు అన్ని తానై భరోసా ఇస్తున్న యువ నేత సిద్దార్థ అనుచరునిగా ఉండటమే నాకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు.



# క్రైస్తవులకు అన్ని పార్టీలు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

## - ఏఐసిఎఫ్ జాతీయ అధ్యక్షులు గద్దపాటి విజయ రాజు



**నల్గొండ -సెప్టెంబర్ 14( మనం న్యూస్ ) :** తెలంగాణలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని పార్టీలు క్రైస్తవులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ ఏఐసిఎఫ్ జాతీయ అధ్యక్షులు గద్దపాటి విజయరాజు డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లా క్రైస్తవుల చైర్మన్ రేకుల భద్రాద్రి అధ్యక్షతన స్థానిక ఎఫ్సిఐ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఏఐసిఎఫ్ రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. హిందు వాలయాల్లో పూజారులకు మసీదులో ఇమాములకు ఇచ్చే మాదిరిగానే క్రైస్తవ సేవకులకు కూడా ప్రభుత్వం గౌరవ వేతనం ఇవ్వాలని, తద్వారా సేవకుల కుటుంబానికి చేయూతని అందిస్తున్నట్లు ఉంటుందన్నారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హెూదా కల్పించే విధంగా శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల మాదిరిగానే మైనార్టీలలో కాకుండా ప్రత్యేకంగా క్రైస్తవులకు గురుకులాలు ఏర్పాటు చేయాలని కోరారు. జీవో నెంబర్ 58, 59 ద్వారా ప్రభుత్వ భూములు, గిఫ్ట్ ఇచ్చిన భూములలో నిర్మించుకున్న క్రైస్తవుల ఇళ్లకు, చర్చిలకు, షెడ్లకు రెగ్యులరైజేషన్ కల్పించి పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా అన్ని పార్టీలు క్రైస్తవులకు మూడు ఎమ్మెల్యే సీట్లను, ఒక రాజ్యసభ, ఒక పార్లమెంటు స్థానాన్ని కేటాయించి రెండు ఎమ్మెల్సీలను ఇవ్వాలని, అదేవిధంగా నామినేటెడ్ కోటాలో కూడా మూడు చైర్మన్ పోస్టులు దానికి అనుబంధంగా డైరెక్టర్లలో కూడా ప్రాధాన్యత కల్పించాలని కోరారు. అనంతరం ఉమ్మడి నల్లగొండ జిల్లా ఏఐసిఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా రేకల భద్రాద్రిని, సభ్యులుగా మోజెస్, రాజు, వేణు, ప్రవీణ్ కుమార్, దినేష్, అనిల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఉమ్మడి జిల్లాకు చెందిన క్రైస్తవులు మణీ, ఎలీషా, ఆశయ, ఆనందయ్య తో పాటు ఉమ్మడి జిల్లా క్రైస్తవులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ చిత్రపటాన్ని దగ్ధం చేసిన బిజెపి పార్టీ నాయకులు



**చిట్యాల, సెప్టెంబర్ 14(మనం న్యూస్ ):**

కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి 24 దీక్షను పోలీసులు అక్రమంగా బగ్నం చేయడాన్ని నిరసిస్తూ చిట్యాల పట్టణ కేంద్రంలో చిట్యాల మండల అధ్యక్షుడు పొట్లపల్లి నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో సీఎం కేసీర్ చిత్ర పటాన్ని దగ్ధం చేయడం జరిగింది.బీజేపీ నాయకులు కార్యకర్తలును అరెస్టులతో బయపెట్ట లేరని బీజేపీ రాష్ట్ర నాయకులు పోరెడ్డి నర్సిహ్మా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్,కిసాన్ మూర్చ జిల్లా కార్యదర్శి కన్నెబాయిన మహలింగం,మహిళా మూర్చ జిల్లా ఉపాధ్యక్షురాలు పాపని వనజ వాసుదేవ్,సహా ఇంచర్జ్ చికీలంమెట్లఅశోక్, నియోజక వర్గ లీగల్ సెల్ కన్వీనర్ గుండాల నరేష్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న గౌడ్,కోళ్ల స్వామి, ఓబీసీ మౌర్చా మండల అధ్యక్షుడు నాగా చారీ,యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు అంశాల అనిల్,సీనియర్ నాయకులు నీల నరసింహ, సోమగొని నరసిహ్మా , మైల పరమేష్, రాచకొండ నరేష్ లు పాల్గొన్నారు.

# చిట్యాల లో అండర్ పాసింగ్ బ్రిడ్జి నిర్మించాలని సంతకాల సేకరణ

## - పాల్గొన్న ప్రియదర్శిని మేడి

**చిట్యాల, సెప్టెంబర్ 14(మనం న్యూస్ ):** చిట్యాల పట్టణ కేంద్రంలో ప్రతిరోజు జరుగుతున్న ప్రమాదాల దృష్ట్యా జాతీయ రహదారిపై అండర్ పాసింగ్ బ్రిడ్జి నిర్మాణం పనులను వెంటనే చేపట్టాలని బి ఎస్ పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో వున్న దుకాణదారులు సంఘీభావంగా ప్రతి ఒక్కరు సంతకాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చిట్యాల పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ ఎక్కువ కావడంతో విపరీతమైన రద్దీ ఏర్పడి తరచూ రోడ్డు ప్రమాదాలు సంభవిస్తూ ఎంతో మంది మృత్యువాత పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ కేంద్రంలో అండర్ పాసింగ్ బ్రిడ్జి నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడం స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఈ హైవే మీద గుండా ప్రతి రోజు లక్షల వాహనాలు తిరుగుతూ ఉంటాయన్నారు. చిట్యాల గుండా భువనగిరి మీదుగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వైపు భారీ వాహనాలు పోవడం వల్ల భారీ ట్రాఫిక్ జామై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్ నుంచి విజయవాడ, విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలు స్పీడ్ గా రావడం వల్ల రోడ్డు దాటే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయి అని అన్నారు. ఇకనైనా పాలకులు మేల్కొని వెంటనే ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేసి అండర్ పాసింగ్ బ్రిడ్జి ను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నియోజకవర్గ మహిళా కన్వీనర్ మర్రి శోభ, చిట్యాల మండల అధ్యక్షులు గ్యార శేఖర్,కేతాపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, మండల సలహా దారులు జిట్టా నర్సింహా రాజు, చుక్క నర్సింహా, మహేష్, యోగి, సంతోష్ బి ఎస్ పి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ వ్యాప్తంగా 200 గణేష్ విగ్రహాలను పంపిణీ చేస్తున్న డాక్టర్ అంజి యాదవ్.

**:నియోజకవర్గ యువజన సంఘాలతో డాక్టర్ అంజి యాదవ్ సమావేశం.**

**:గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని: డా॥అంజి యాదవ్**

**కోదాడ,సెప్టెంబర్ 14మనం న్యూస్:** గణేష్ నవరాత్రి ఉత్సవాలు కులమతాలకు అతీతంగా ప్రశాంతమైన వాతావరణంలో యువత గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మహిళలు గణేష్ భక్తులు జరుపుకోవాలని డాక్టర్ అంజి యాదవ్ అన్నారు. గురువారం అంజి యాదవ్ నివాసంలో నియోజకవర్గ యువజన సంఘాల సమావేశము ఏర్పాటు చేయడం జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మల్లెబోయన అంజి యాదవ్ పాల్గొని మాట్లాడుతూ యువత చదువుతోపాటు భక్తి మార్గంలో నడవడం వలన యువత తప్పుదారి పట్టకుండా వారు సక్రమమైన మార్గంలో నడవడానికి ఈ భక్తి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. నేడు నియోజకవర్గంలో యువత గణేష్ విగ్రహాలను కొనాలంటే ఎంతో ఖర్చుతో కూడుకున్నది అందువలన యువత ఇబ్బంది పడకుండా నియోజకవర్గ వ్యాప్తంగా 200 విగ్రహాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ నవరాత్రి ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో కులమతాలకు అతీతంగా జరుపుకోవాలని అన్నారు. ఈ సమావేశానికి విచ్చేసిన నియోజకవర్గ యువజన సంఘాలకు ఆ గణేష్ ఆశీస్సులు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ బండ లక్ష్మి పురం,శివ గణేష్ యూత్ బంజర కాలనీ,పరమేశ్వర యూత్ తొగరాయి,ఫ్రెండ్స్ యూత్ కొండాపురం,ఫ్రెంచ్ యూత్ విజయ రాఘవాపురం,అంబేద్కర్ యూత్ నల్లబండగూడెం,గణేష్ లేడీస్ యూత్ కోదాడ,కాళికామాత యూత్ జానకి నగర్ తండా,విగ్నేష్ యూత్ చిలుకూరు,రెడ్ స్టార్ యూత్ లక్ష్మీపురం,మదర్ తెరిసా యూత్ తమరబండపాలెం,జడ్పీహెచ్ఎస్ స్కూల్ బజార్ మోతే,బొడ్రాయి బజార్ యూత్ హుస్నేనాబాద్,తోట మూల గణేష్ యూత్ బేతవోలు,శ్రీకృష్ణ యాదవ యూత్ ఆకుపాముల,అంబేద్కర్ యూత్ అనంతగిరి,జగ్జీవన్ రామ్ యూత్ మోతే,ఎస్ఆర్ఎం యూత్ బృందావనపురం,గాంధీ నగర్ కాలనీ యూత్ గణపవరం,నవోదయ యూత్ దూదియా తండా,శ్రీరామ యూత్ గోల్ తండా,గణేష్ ఉత్సవ కమిటీ బాలాజీ నగర్,యువ యూత్ చిలుకూరు,శ్రీకృష్ణ యూత్ కె ఆర్ సి పురం,రెడ్ బుల్స్ యూత్ మోతే,గణేష్ యూత్ రాయలసింగారం,ఆంజనేయ ఉత్సవ కమిటీ బిక్య తండా,జూనియర్ స్నేహ యూత్ కాపుగల్లు తదితరులు పాల్గొన్నారు.



## నాంపల్లిని రెవెన్యూ డివిజన్ చేయాలని నిరాహార దీక్ష



**నాంపల్లి , సెప్టెంబర్ 14(మనం న్యూస్ ):** నాంపల్లి మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేయలేని చేతగాని ప్రజా ప్రతినిధులు నాంపల్లి మండలం లోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర నిరాహార దీక్ష చేస్తున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గా లెంక గురుపాదం మాట్లాడుతూ ఈరోజు నాంపల్లికి ఇలాంటి దుస్థితి మన చేతగానే ప్రజాప్రతినిధులే కారణమని తెలియజేశారు ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ నాంపల్లి మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలని లేకపోతే ఈ ధర్నా ఇక్కడితో ఆగదని ఎంత దూరమైనా వెళ్తామని తెలియజేశారు అంతేకాకుండా నాంపల్లి మండలానికి బస్ స్టాప్ కావాలని వంద పడకల గది ఆసుపత్రి కావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గా లంక గురుపాదం పూల వెంకటయ్య వినోద్ పానుగంటి వెంకటయ్య నాంపల్లి సంజీవ మల్లయ్య గాదపాక వేలాద్రి శ్రీధర్ రెడ్డి గిరి కోరే సాయిరాం అంజి అఖిలపక్ష నాయకులు ప్రతిపక్ష నాయకులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ చెన్న స్వాతి ఆధ్వర్యంలో వార్డు సమావేశం



**భువనగిరి, సెప్టెంబర్ 14 (మనం న్యూస్):** పట్టణంలోని 17వ వార్డ్ పెద్దగంజ్ లో వార్డు కౌన్సిలర్ చెన్నా స్వాతి మహేష్ ఆధ్వర్యంలో గురువారం వార్డ్ సమావేశం నిర్వహించడం జరిగింది. వార్డులో ఏమైనా సమస్యలు ఉన్నాయ అని కౌన్సిలర్ వార్డు ప్రజలను ఉద్దేశించి చర్చించడం జరిగింది. వార్డ్ ప్రజలు ఏలాంటి సమస్యలు లేవని తెలియజేస్తూ త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి శాసనసభ్యుడు పైళ్ళ శేఖర్ రెడ్డికి స్వచ్ఛందంగా కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని వార్డు ప్రజలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 17వ వార్డ్ అధ్యక్షుడు గాదె శ్రీనివాస్, భువనగిరి పట్టణ మహిళ అధ్యక్షురాలు సిద్దుల పద్మ, వార్డు యూత్ అధ్యక్షులు ఏదునూరి కిరణ్, ఎర్ర నరసింహ, కొండ జగన్, ఉడత సత్యనారాయణ, చింతల రాము, మరియు వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## ఆడపిల్లల్ని చదివిద్దాం- ఆడపిల్లల్ని రక్షిద్దాం



**త్రిపురారం, సెప్టెంబర్ 14 మనం న్యూస్:** ఈరోజు అనగా గురువారం త్రిపురారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బేటి పడావో బేటి బచావో కార్యక్రమం (ఐసిడిఎస్) అంగనవాడి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది పాఠశాలలోని విద్యార్థులకు ఆడపిల్లలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని చదువుకుంటే అన్ని రంగాలలో మగవారితో దీటుగా రాణించగలమని నేడు ప్రభుత్వం మగవారితో సమానంగా అన్ని రంగాలలో అవకాశాలు కల్పిస్తుందని ముఖ్యంగా ఆడపిల్లలు చదువుకొని ఉన్నత శిఖరాలు అవరోధించాలని చెప్పడం జరిగింది మహిళల కోసం షీ టీంలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది కావున ఎవరైనా అల్లరి మూకలు ఆడపిల్లల వెంటపడి అల్లరి చేసినట్లయితే మీరే నేరుగా సీటింగ్ కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని తెలపడం జరిగింది చదువుతోపాటుగా ఆటలు కరాటే యోగా లాంటి శిక్షణలు కూడా తీసుకోవాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావడంతో పాటు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలలో స్థిరపడాలి అని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు షేక్ పరిదా బేగం, నాగమణి లతోపాటు అంగన్వాడి టీచర్లు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## మునుగోడులో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు



**మునుగోడు, సెప్టెంబర్ 14(మనం న్యూస్):** మండల కేంద్రంలో ముత్యాలమ్మ బోనాలను మాదిగ కులస్తులు అంగరంగ వైభవంగా డప్పు జప్పులతో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎంపిటిసి బొడ్డు శ్రావణి నాగరాజు గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని ముత్యాలమ్మ తల్లికి నైవేద్యం పెట్టి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి మృతి



**మోత్కూర్ :** ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మోత్కూర్ పట్టణ కేంద్రంలో చోటుచేసు కుంది నిలిగొండ మత్స్యగిరి (38) మోత్కూర్ చెరువు కట్ట సమీపంలోని ముత్యాలమ్మ దేవాలయం పక్కన పంచర్ షాప్ నిర్వహిస్తున్నాడు బుధవారం ఆర్థిక ఇబ్బందులతో గడ్డి మందు తాగడంతో కుటుంబ సభ్యులు హైదరాబాదు హాస్పిటల్ కి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు అతనికి భార్య ఇద్దరు కొడుకులు ఉన్నారు

## ఘనంగా మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- మోత్కూర్ లో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు**



**మోత్కూర్, సెప్టెంబర్ 14 (మనం న్యూస్):** మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని గురువారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి అవిశెట్టి అవిలిమలు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మలిపెద్ది మల్లారెడ్డి, ఓ బి సి విభాగం మండల అధ్యక్షుడు కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజ్, మండల నాయకులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకట్ కారుపోతుల, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు తోగరు రాజు, ఎన్ ఎస్ యు ఐ మండల నాయకుడు నిమ్మల శ్రీనివాస్, ఎస్సీ విభాగం మండల అధ్యక్షుడు మెంట సురేష్, ఉయ్యాల అంజయ్య, మోత్కూర్ సురేష్ చారి, పసునూరి యాదయ్య, పురుగుల యాదగిరి, అన్నేపు నరసింహ,సురారం నవీన్,జాల ప్రసాద్, షోషల్ మీడియా ఇంచార్జి బందెల రవి, కూరెళ్ల ఉప్పలయ్య, మెంట కొమరమ్మ, కోల శ్రీనివాస్, చల్ల యాదయ్య,జిట్టా అంజయ్య,నల్ల రామనర్సయ్య,కూరేళ్ల నర్సింహ తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ ఘాతంతో మృతిచెందిన దంపతులకు నివాళులర్పించిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**వలిగొండ, సెప్టెంబర్ 14 (మనం న్యూస్):** భువనగిరి నియోజకవర్గం వలిగొండ మండలం నాగారం గ్రామం లో వ్యవసాయ పొలంలో కౌలు రైతులు బండ అంజయ్య బండ జంగమ్మ భార్యాభర్తలు ఇద్దరు పశువులకు గడ్డి కొస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతం తో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి రామన్నపేట ప్రభుత్వ వైద్యశాల మార్చురీ గదిలోని మృతదేహాలను సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే ప్రభుత్వం నుండి వచ్చే ఎక్సగ్రేషియాను అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# పోరాట యోధులు దూదిపాల పెద్ద సత్తిరెడ్డికి ఘన నివాళులు

**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 14 (మనం న్యూస్):** సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ఆత్మకూరు మండలంలోని కప్రాయపల్లి మెయిన్ రోడ్ లో గల సత్తిరెడ్డి స్తూపం వద్ద గురువారం జెండా ఎగరవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గోద శ్రీరాములు మాట్లాడుతూ సత్తి రెడ్డి ప్రత్యేకంగా రామన్నపేట, మోత్కూర్ ప్రాంతాలలో గ్రామాలకు రక్షణగా 30 మందితో దళం ఏర్పాటుచేసుకోని, గ్రామాలలో రక్షణ దళాలుగ ఏర్పాటు చేశారని అన్నారు. పల్లెపాడు గ్రామంలో ఎదురుదాడులో ప్రత్యక్షంగా పాల్గొన్నారు అని అన్నారు. అడ్డగూడూరు భూ పోరాటంలో పాల్గొని భూమి లేని పేదలకు భూమి పంచారు. 1944 భువనగిరిలో జరిగిన 11వ ఆంధ్ర మహాసభలో రావి నారాయణరెడ్డి అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత గ్రామ గ్రామానికి ఆంధ్ర మహాసభ విస్తరించింది. అప్పటికి ఏర్పడిన కమ్యూనిస్టు పార్టీ ఆంధ్ర మహాసభలను కీలక పాత్రగా మారింది. నిజాం తాబేదారులుగా, జాగిర్దారులు, జమీందారులు, దొరలు, దేశ్ ముకులు, భూస్వాముల విచ్చలవిడి దోపిడీ దౌర్జన్యాలను ప్రశ్నించే, ఎదిరించే శక్తి లేని ప్రజల కష్టాలను భరిస్తూ వెట్టిచాకిరి చేస్తూ కన్నీళు మింగుతున్న తరుణంలో ఆంధ్ర మహాసభ రూపంలో కమ్యూనిస్టు పార్టీ ప్రజలను చైతన్యపరిచి గ్రామాలలో సంఘాలుగా ఏర్పడ్డాయి. సంఘ సభ్యులపై నిజాం తొత్తులు దాడులకు దిగారు. అక్రమ కేసులు బనాయించి జైల్లో నిర్బంధించారు. వాటికి ఏ మాత్రం భయపడకుండా నైజం రజాకార్ల పై పోరాటం కొనసాగిస్తూ 3 వేల గ్రామాలను విముక్తి చేశారు. పది లక్షల ఎకరాల భూమిని పంచారు. ఈ నేపథ్యంలోనే 1947 సెప్టెంబర్ 11 తేదీన ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీ నాయకులు రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మఖ్ద్%శీ% మోహినుద్దీన్ సాయుధ పోరుకు పిలుపునిచ్చారు. 1948 సెప్టెంబర్ 17 న నిజాం నవాబు లోంగి పోయినారు హైదరాబాద్ స్టేట్ ను భారత్ యూనియన్ లో విలీనం చేశారని అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల మీదగా పుల్లయ్ గూడెం, కూరేళ్ల, తుక్కాపురం, రాఘవాపురం, పల్లెర్ల, ఆత్మకూర్ టీ రేపాక, పల్లెపాడు గ్రామాల మీదుగా ఈ బైక్ యాత్ర పాల్గొని 75 వ సాయుధ పోరాట వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతున్నది అని అన్నారు.



ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు రాష్ట్ర చేనేత సంఘం ప్రధాన కార్యదర్శి వాషికంటి లక్ష్మీనరసయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, సిపిఐ మండల కార్యదర్శి జల్ది రాములు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి మారుపాక వెంకటేష్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, సోలిపురం లింగారెడ్డి, జక్క దయాకర్ రెడ్డి, గుర్రం రాజమణి, బొబ్బల లాల్ రెడ్డి, రావుల వెంకటేష్, కూరెళ్ళ మచ్చ గిరి, దుర్గపతి నరసయ్య, మారుపాక మల్లేష్,ఎండి నయీమ్, సుదగాని పృథ్వి, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత ఫ్యామిలీలకు రఘువీర్ రెడ్డి ఆర్థిక సాయం..!



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 14 (మనం న్యూస్) :** నల్గొండ జిల్లా మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని 28వ, వార్డు రాజా రైస్ మిల్ రోడ్డు, 40 వార్డు శాంతి నగర్ లో లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉంటున్న కొందరి ఇళ్లకు వరద నీరు చేరి వంట సామాగ్రి తడిసిపోయింది. ఈ నేపథ్యంలో సమాచారం అందుకున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్ రెడ్డి గురువారం సుమారు 8 మంది ఫ్యామిలీలకు రూ. 5 వేల చొప్పున రూ. 40 వేలను పట్టణ కాంగ్రెస్ పార్టీ లీడర్ పొదిల వెంకన్న చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేసింద్రు. ఈ సందర్భంగా లోకల్ లీడర్లు మాట్లాడారు. ఆపదలో ఉన్న పేద వర్గాలకు తన వంతు చేయూతను అందించిన రఘువీర్ రెడ్డిని స్థానికులు అభినందించారు. ఈ రెండు వార్డుల్లో లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉంటూ వర్షా కాలంలో ప్రజలు ఇబ్బందు లు పడుతున్నందున మున్సిపల్ అధికార యంత్రాంగం ప్రత్యమ్నాయ చర్యలు చేపట్టాలని కోరారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ ఆపదలో భరోసా..!

**మిర్యాలగూడ సెప్టెంబర్ 14 (మనం న్యూస్) :** సీఎం రిలీఫ్ ఫండ్ ఆపదలో భరోసాగా నిలుస్తోందని ఎన్ బీ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ అన్నారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి కి చెందిన వెంకన్న హైదరాబాద్ నిమ్స్ లో చేరారు. ఈ విషయమై స్థానిక నేతలు ఎమ్మెల్యే దృష్టికి తీసుక రాగా 2.50 లక్షలు శాంక్షన్ చేసింద్రు.కాగా గురువారం ఎన్ బీ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ చేతుల మీదుగా బాధిత ఫ్యామిలీ సభ్యులు చెక్ ను అందుకున్నారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు సీఎం రిలీఫ్ ఫండ్, ఇతర స్కీం లతో లబ్ధి చేకూరుస్తుందన్నారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# వినాయక విగ్రహాలు తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు కొనుగోలు చేస్తున్న దళారులు



**మోత్కూర్ :** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో తయారుచేస్తున్న వినాయక విగ్రహాల తయారీదారుడైన రాజస్థాన్ కు చెందిన హరిలాల్ దగ్గరనుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి దానికి 3 రేట్లు ఎక్కువ ధరకు దళారులు విక్రయిస్తున్నారని ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కారు పోతుల వెంకన్న నిమ్మల శ్రీనివాస్ గురువారం మున్సిపల్ అధికారులకు పోలీస్ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 6 ఫీట్ల విగ్రహానికి 20వేల రూపాయలు, 4 ఫీట్ల విగ్రహానికి 15 వేల రూపాయలు 10 ఫీట్ల విగ్రహానికి 30 వేలు 11 ఫీట్ విగ్రహానికి 33 వేలు వసూలు చేస్తూ సామాన్యులకు అందుబాటులో లేకుండా విచ్చలవిడిగా రేట్లు పెంచి విక్రయిస్తున్నారని అన్నారు పర్యావరణానికి విఘాతం కలిగిస్తూ కెమికల్స్ రసాయనాలతో కూడిన కలర్స్ వేస్తూ అమ్మడమే చట్ట విరుద్ధం అలా చేస్తూ సామాన్య ప్రజానీకాన్ని యువతను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కావున తయారీదారులతో కుమ్మక్కైన కాంట్రాక్టర్ల పై చర్య తీసుకోవాలని అధికారులను కోరారు

## పార్కు చేసి వున్న కారులో ఐదు లక్షలు చోరీ

**దామరచర్ల సెప్టెంబర్ 14 (మనం న్యూస్ ) :** పార్కింగ్ చేసిన కారులో నుండి ఐదు లక్షలు కొట్టేసిన దొంగలు నల్గొండ జిల్లా దామరచర్ల మండల కేంద్రంలో పట్టు పగలే దొంగలు రెచ్చిపోయారు. దామరచర్లకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి అజ్మీర మాలు ఓ ఇంటి స్థలం విక్రయానికి సంబంధించి



మిర్యాలగూడ రిజిస్ట్రేషన్ ఆఫీసులో పని పూర్తి చేసుకొన్నాడు.అక్కడి నుండి తన మిత్రులతో కలిసి ఐదు లక్షల క్యాష్ కారులో పెట్టి భోజనం కోసం ఓ రెస్టారెంట్ ముందు కారు పార్కింగ్ చేశారు.వారిని అనుసరిస్తూ బైక్ మీద వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు రెప్పపాటులో కారు అద్దాలు పగలగొట్టి ఐదు లక్షల క్యాష్ బ్యాగుతో పరారయ్యారు. బాధితుల ఫిర్యాదు మేరకు వాడపల్లి పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

# గణేష్ ఉత్సవాల నిర్వహణకు ఆన్లైన్ నమోదు తప్పనిసరి

## - ఎస్సై సంపత్ గౌడ్

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 14 మనం న్యూస్:** గణేష్ నవరాత్రులు, విగ్రహా ప్రతిష్టావన చేపట్టాలనుకునే వారు పోలీసు శాఖ వారు రూపొందించిన వెబ్సైట్ లో ఆన్లైన్ నమోదు అనేది తప్పనిసరిగా చేసుకోవాలని నందికొండ ఎస్ఐ సంపత్ గౌడ్



తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పోలీసు శాఖ వారు రూపొందించిన గణేష్ ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ, మండపమునకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే రూపొందించిందని , దరఖాస్తు చేసుకోవడానికి ఎటువంటి రుసుము అవసరం లేదని అన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వాహకులు గణేష్ విగ్రహాలను వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసే ముందు, ముందస్తు సమాచారం పోలీసుస్టేషన్ లో ఇచ్చిన తరువాత పోలీసు క్లియరెన్స్ పొందాల్సిన అవసరం ఉందని, అందుకోసం ఏదైనా కంప్యూటర్, లేదా మొబైల్ లో కానీ అప్లై చేసుకోవాలనిసూచించారు. అందుకోసం పోలీసు శాఖ వారు సూచించిన %http://policeportal.tspolice.gov.in% అనే వెబ్సైట్ నందు వివరాలు పొందు పరచి అప్లికేషన్ ను సంబంధిత పోలీస్ స్టేషన్లో సమర్పించాలని ఎస్సై కోరారు.

## విద్యుత్ షాక్ తో మృతి చెందిన అంజయ్య జంగమ్మ అంత్యక్రియల్లో పాల్గొన్న ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**వలిగొండ, సెప్టెంబర్ 14 (మనం న్యూస్):** వలిగొండ మండలం నాగారం గ్రామంలో విద్యుత్ ఘాతం కు గురై బండ అంజయ్య జంగమ్మ దంపతులు మృతి



చెందడంతో గురువారం గ్రామంలో నిర్వహించిన అంత్యక్రియలలో భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొని మృతులకు నివాళులు అర్పించారు. అదేవిధంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎంపీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దంపతుల మృతికి కారణం విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అందం సంజీవరెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి పంజాల రామాంజనేయులు గౌడ్, నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్, వలిగొండ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, నాయకులు బెలిదే నాగేశ్వర్, తుమ్మల యుగంధర్ రెడ్డి, పబ్బు శ్రీనివాస్, బత్తిని నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రను వక్రీకరిస్తే కాలగర్భంలో కలిసిపోతారు

## -ఇచ్చిన హామీలను అమలు చేయని పాలక పార్టీలను నిలదీయండి
## -ప్రజా చైతన్య యాత్రలో మాజీ శాశనసభ సభ్యులు జూలకంటి రంగారెడ్డి




**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 14, (మనం న్యూస్ ):** చరిత్రను వక్రీకరిస్తే కాలగర్భంలో కలిసిపోతారని నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ సిపిఎం పార్టీ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు.గురువారం నాడు దామరచర్ల,అడవిదేవులపల్లి మండలాలో ఆయన చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమం లో భాగంగా ఆయన సమక్షంలో వివిధ పార్టీల చెందిన సుమారు 800 మంది ప్రజలు భారీగా సిపిఎం పార్టీ లో చేరినారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ .దామరచర్ల మరియు అడవిదేవులపల్లి మండలాలలో ప్రజా సమస్యల అధ్యయనం కోసం ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. పాలక పార్టీలు ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చకపోతే వారిని ఎక్కడికక్కడ నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దాదాపుగా 9 సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటికి అందరికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు , ఇళ్ల స్థలాలు, ఉద్యోగాలు అందరికీ కల్పించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట%శీ% ఏర్రజెండా నాయకత్వంలో అనగదొక్క పడుతున్న వారి గొంతుకగా, భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి వ్యతిరేకంగా దున్నేవాడికే భూమి కావాలని తెలిపారు.నిజాం కు, దొరలకు వ్యతిరేకంగా సంఘాలు పెట్టుకుని కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో జరిగిన పోరాటాన్ని బిజెపి ప్రభుత్వం చరిత్రను వక్రీకరించి మహత్తర పోరాటాన్ని హిందూ ముస్లిం గొడవలుగా చూపెట్టాలని కుట్ర పన్నుతున్నదని అన్నారు.ఆ కుట్రను ప్రజానీకం మొత్తం తిప్పి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఏనాటికైనా సమ సమాజ స్థాపన ఎర్రజెండా నాయకత్వంలో జరుగుతుందని అందరికీ అన్ని రకాల హక్కులు ఎర్రజెండా నాయకత్వంలోనే సిద్ధిస్తాయని,ప్రజానీకం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్,రాగిరెడ్డి మంగారెడ్డి, సీతారాములు,రెమడాల పరశురాములు,వినోద్ నాయక్ అడవిదేవులపల్లి సిపిఎం మండల కార్యదర్శి జిట్టంగి సైదులు, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కుర్ర శంకర్ నాయక్, సైదా నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు నరేష్, ఖమ్మంపాటి శంకర్, సోషల్ మీడియా నాయకులు పతాని శీను, బాబూనాయక్,నాయకులు కోటిరెడ్డి, శివనాయక్,కోటి,హనుమంతు, రంగా,సర్వయ్య, దయానంద,బాల సైదులు,పిల్లుట్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉమామహేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవం



**నల్గొండ -సెప్టెంబర్ 14( మనం న్యూస్ ):** నల్గొండ పట్టణంలోని రవీంద్ర నగర్ కామేశ్వరరావు ,కాలనీ స్వయంబు ఉమామహేశ్వర స్వామి దేవాలయం 11వ వార్షికోత్సవం సందర్భంగా, గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమామహేశ్వర స్వామి తమ కాలనీలో స్వయంగా వెలసి, భక్తులు మొక్కిన కోరికలు తీరుస్తూ రోజురోజుకు పట్టణంలో ప్రసిద్ధికి ఎక్కుతున్న దేవాలయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ కుమార్, మోహన్, అనిల్, దిలీప్, రామలింగం, బ్రహ్మచారి, సత్తయ్య, కాలనీ వాసులు పాల్గొన్నారు

## స్వచ్ఛ సర్వేక్షణ్ పురస్కార గ్రహీత సర్పంచ్ నగేష్ కు సన్మానం



**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 14 (మనం న్యూస్):** ఆత్మకూరు(ఎం) ఇటీవల కేంద్ర కమిటీ నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2023 సర్వేలో ఉత్తమ గ్రామ పంచాయతీ ప్రశంస పురస్కారాన్ని అందుకున్న సర్పంచ్ జన్నాయికోడే నగేష్ ను గురువారం మండల మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, నాయకులు తండ శ్రీశైలం గౌడ్, కందడి అనంత రెడ్డి, ముద్దసాని సిద్దులు గౌడ్, పోతగాని మల్లేశం, బొబ్బల అంజి రెడ్డి, నోముల వెంకట్ రెడ్డి, నాగం లక్ష్మారెడ్డి, పంజాల నర్సయ్య, మురారిశెట్టి మల్లేశం, రంగ స్వామి, గుండెగాని ఐలయ్య, పైళ్ళ దామోదర్ రెడ్డి, పాశం అనంత రెడ్డి, పినింటి మోహన్ రెడ్డి, పరకాల అంజయ్య గౌడ్, యెలగందుల శ్రీను, పరకాల భాస్కర్, రాచమల్ల కృష్ణా, కప్ప సత్తయ్య, ఎండీ జహంగీర్, గుండెగానీ కిరణ్, యాస సుభాష్ రెడ్డి, గడ్డం హరీష్, దిగ్గోజు భరత్, తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్లు లేని వెహికల్స్ సీజ్..!
### – ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్ బాబు



**మిర్యాలగూడ సెప్టెంబర్ 14 (మనం న్యూస్) :** బైక్ లు, ఇతర వెహికిల్స్ నెంబర్లు లేకుండా నడిపితే ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక తనికీలు చేపట్టి వాహనాలను సీజ్ చేస్తామని ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డీఎస్పీ ఆదేశాల మేరకు గురువారం పట్టణ పరిధిలో స్టాఫ్ తో కలిసి తనిఖీలు చేపట్టారు. 21 బైక్ లను పట్టుకున్నట్లు చెప్పారు. వీటిని పరిశీలించి సరైన పత్రాలు లేని వెహికిల్స్ కు ఫైన్ వేసినట్లు చెప్పారు. నంబర్ ప్లేట్ తో పాటు అన్ని ధృవ పత్రాలను వెంట బెట్టుకొని తిరగాలని కోరారు. ఈ తనిఖీల్లో స్టాఫ్ సుమన్, రాజు, కిరణ్ ఉన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ, బంగారు మైసమ్మ, పాపమ్మ, బోనాలు



**వలిగొండ, సెప్టెంబర్ 14 (మనం న్యూస్):** వలిగొండ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ నగర్ ఎస్సీ కాలనీ మాదిగ కుల దేవతలు శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ, బంగారు మైసమ్మ, పాపమ్మ బోనాల పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. బోనాల పండుగ కార్యక్రమంలో వలిగొండ పట్టణ ఆడపడుచులు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివసత్తుల నృత్యాలు, డప్పు చప్పుళ్లతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలేపాక బిక్షపతి, శంకర్, సత్యనారాయణ పోలేపాక లచ్చయ్య, పోలపాక మత్స్యగిరి, శ్రీశైలం, ఎల్లంకి రాజు, పాండు, బూడిది నరసింహ, బండారి కృష్ణ రాములు, నరసింహ, రాజు, మత్స్యగిరి, జనగం నాగేందర్, దశరథ, సూరారం మధు, లింగస్వామి, గ్రామపంచాయతీ రాజు, శ్రీను, విక్రమ్, భాను, మాదిగ కులస్తులు, డప్పు కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తూ మోత్కూర్ లో నిరసన వ్యక్తం చేస్తున్న బిజెపి నాయకులు




**మోత్కూర్ :** హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తూ గురువారం మోత్కూర్ బిజెపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీక్ష చేస్తున్న కిషన్ రెడ్డిని పోలీసులు అకారణంగా దీక్షను భగ్నం చేసి అరెస్టు చేయడం అన్యాయమని అన్నారు ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డ్ మెంబర్ కొంతం నాగార్జున రెడ్డి జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ మున్సిపల్ అధ్యక్షుడు భయ్యని రాజు ముత్తినేని తిరుమలేష్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మరాటి విజయలక్ష్మి నల్ల మాసిరెడ్డి ఉప్పలయ్య శీను రాములు సంతోష్ వెంకటేష్ రాములు తదితరులు పాల్గొన్నారు

## రిటైర్డ్ టీచర్ పరంగి వీరయ్య మృతి



**దామరచర్ల సెప్టెంబర్ 14 (మనం న్యూస్ )** :దామరచర్ల మండల కేంద్రంకు చెందిన రిటైర్డ్ టీచర్ రాష్ట్ర నాయకులు పరంగి వీరయ్య సార్ గారు అనారోగ్యంతో మరణించారు వారి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాలర్పించిన మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి గారు ఈ కార్యక్రమంలో దామరచర్ల చైర్మన్ పడిగెపాటి పెద్ద కోటిరెడ్డి, పార్టీ దామరచర్ల మండల ప్రధాన కార్యదర్శి దారగాని వెంకటేశ్వర్లు మండల కో అప్షన్ సభ్యులు నాగుల్ మీరా, పార్టీ దామరచర్ల గ్రామ శాఖ అధ్యక్షులు పడిగెపాటి శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ మెంబర్ చంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారులి